క్లుప్తంగా

జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



గోదావరిఖని: సీఎం కేసీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేసిన అనంతరం జీవన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్‌ను దళిత ద్రోహి అని విమర్శించే అర్హత జీవన్‌రెడ్డికి లేదని కార్పొరేటర్ ఇంజపురి పులీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు కొండ సురేశ్, జక్కుల ప్రేమ్‌కుమార్, రవికుమార్, మునీర్, సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో పలువురు యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తోందని, రానున్న ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, పాలకుర్తి మండల ఇన్‌చార్జి ముక్కెర శ్రీనివాస్, గుండు రాజయ్య, జావీద్, ప్రశాంత్ కుమార్, ప్రభాకర్, మీర్జా గులాబీ, గౌరయ్య, మేకల కొమురయ్య, మహిళలు పాల్గొన్నారు.

సొంతగూటికి ఖలీం

సుల్తానాబాద్ : కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం సుల్తానాబాద్ కో ఆప్షన్ సభ్యులు ఫాతిమా ఖలీం తిరిగి సొంత గూటికి చేరారు. ఈనెల 4న పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఖలీం 26 రోజులకే తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ బాలాజీ రావు సింగిల్ విండో మాజీ చైర్మన్ తదితరులున్నారు.

'బార్ల తెలంగాణ మార్చారు'

పెద్దపల్లిరూరల్: ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానంటూ హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ బార్ల తెలంగాణగా మార్చి ఊరూరా బెల్ట్‌షాపులకు అనధికార అనుమతులిచ్చారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష ఆరోపించారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు (బందంపల్లి)లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నాయకులు రాజు, తదితరులున్నారు.

ఉచిత వైద్యశిబిరం

మంథని: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంథనిలోని పటేల్ కేర్ హాస్పిటల్‌లో వృద్ధులకు ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్స్‌కు సేవలందించేందుకు సంచార వాహన వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. డాక్టర్ సాయి కుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్, డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మేడగొని వెంకటేశ్, సభ్యులు సతీశ్‌కుమార్, రంజిత్, తదితరులున్నారు.

సన్మానం

కమాన్‌పూర్: మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా నియామకమైన గడుప కృష్ణమూర్తిని బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు నడిగొట్టు సంపత్, అనిల్, లక్ష్మీమల్లు, విజయ్. ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగు నీరందించాలి

రామగుండం: నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలో చివరి ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడా సాగు నీరందించాలని తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధికార ప్రతినిధి బుసి పాక సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ఎమ్మెల్యే చందర్ ప్రత్యేక చొరవ చూపి బ్రాహ్మణపల్లి ఎత్తిపోతలను పూర్తిచేసి రైతులను ఆదుకోవాలన్నారు.

ముగిసిన యాత్ర

రామగుండం: రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన శ్రీనివాస కోలాట భక్త బృందం మహిళలు పది రోజులపాటు ఉత్తర భారతదేశ యాత్రకు యాభై మంది తరలివెళ్లారు. మంగళవారం రాత్రి తిరిగి స్వగ్రామాలకు చేరుకున్నారు. ఇందులో భాగంగా కాశీ, నైమిశారణ్యం, ప్రయాగ్‌రాజ్ తదితర పుణ్యక్షేత్రాలు సందర్శించి ఆలయాల్లో జరిగిన వేడుకల్లో తమ కోలాట ప్రదర్శనలు చేపట్టి భక్తి శ్రద్ధలను చాటుకున్నట్లు పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- రెబ్బల్ దేవ్‌పల్లిలో ఇళ్ల పట్టాలు, పలుగ్రామాల్లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ : ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో చిన్న బొంకూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెబ్బల్‌దేవ్‌పల్లి ప్రజలకు పట్టాల పంపిణీ, పలు గ్రామాల ప్రజలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పేదలకు సొంతగూడు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ భూములను పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్నామని, అర్హులైన వారికి అందజేస్తామన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, దళిత బంధు, బీసీబంధు అందజేస్తున్నామన్నారు. అధికార దాహం కోసమే ఇతర పార్టీలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జేసీ శ్యాం ప్రసాద్ లాల్, ఆర్డీవో మదన్ మోహన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, జిల్లా రైతు సమితి కో- ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ బాలాజీ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, పురుషోత్తం,-శ్రీనివాస్ గౌడ్ వైస్ ఎంపీపీ స్వప్న, మండల అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, రాంరెడ్డి రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఫకీర్ యాదవ్, సర్పంచ్ రాజు తిప్పారపు దయాకర్, పలువురు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి

కాల్వశ్రీరాంపూర్: తెలంగాణ సర్కార్ రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని పెమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రూ.33 లక్షల వ్యయంతో ఓపెన్ గోదాం నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రభుత్వం వేలాది కోట్లు వెచ్చిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్లు రాంచంద్రారెడ్డి, పురుషోత్తం, ఏఎంసీ మాజీ చైర్మన్లు రాం చంద్రారెడ్డి, కొట్టె సుజాత, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దేవయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

జూలపల్లి: పెద్దపల్లికి చెందిన దంపతులు గొట్టె హన్మయ్య, కొమురమ్మ బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద తీవ్రగాయాలపాలయ్యారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గాయపడ్డ వారిని ఎస్సై వెంకటకృష్ణ సహకారంతో తన వాహనంలో చికిత్స నిమిత్తం ప్రతిమ హాస్పిటల్‌కు తరలించారు. కాగా ప్రమాదానికి కారణమైన కారు యజమానిపై ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్: దేవాలయాలు ఆధ్యాత్మిక నిలయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. పందిల్ల పెద్దమ్మ ఆలయం పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా నేతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి సత్కరించారు. జెడ్పీటీసీ తిరుపతి రెడ్డి, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ రావి సదానందం, రైతు సమితి మండల కన్వీనర్ దేవయ్య, ఉప సర్పంచ్ రమేశ్, ముదిరాజ్ సంఘం నాయకులు మల్లేశ్, సీను, సదానందం, సోమవయ్య, తదితరులు పాల్గొన్నారు.

బడుగుల భవిష్యత్ తీర్చిదిద్దే పార్టీలకే ఓటేయాలి



మాట్లాడుతున్న నక్క విజయ్

ధర్మారం: బడుగు బలహీన వర్గాల భవిష్యత్ తీర్చిదిద్దే పార్టీలకే ఓటు వేయాలని నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి నక్క విజయ్ పిలుపునిచ్చారు. బీఎస్పీ చేపట్టిన గడపగడపకు గజరాజు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని బొట్ల వనపర్తి, నందిమేడారంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నక్క విజయ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వివరించారు. నక్క విజయ్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గొడుగు అనిల్, నాయకులు చినుముల అజయ్, ఎనగందుల నరేశ్, బిరుదుల స్వామి, రాజలింగం, నర్సయ్య, చొప్పదండి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీం



ఎస్సైకి రాఖీ కడుతున్న విద్యార్థినులు

యైటింక్లయిన్‌కాలనీ: మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తున్నాయని గోదావరిఖని టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో బుధవారం ‹మహిళల భద్రత పోలీసుల బాధ్యత› అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు పోలీసులకు రాఖీ కట్టారు. టూటౌన్ ఏఎస్సై భాస్కర్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుందనపల్లి కేజీబీవీ స్కూల్‌లో..

రామగుండం: ఇటీవల జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, బాలికలపై అఘాయిత్యాలు తదితర సామాజిక అంశాలపై కుందనపల్లి కేజీబీవీ స్కూల్ విద్యార్థినులకు బుధవారం అంతర్గాం ఎస్సై బోగె సంతోష్‌కుమార్ అవగాహన కల్పించారు. ముఖ్యంగా బాలికలకు రక్షణ, డయల్ 100, సైబర్ క్రైం, షీ టీమ్స్‌పై అవగాహన కల్పించారు. కేజీబీవీ ఎస్ఓ కవిత, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం: ఇటీవల జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, బాలికలపై అఘాయిత్యాలు తదితర సామాజిక అంశాలపై కుందనపల్లి కేజీబీవీ స్కూల్ విద్యార్థినులకు బుధవారం అంతర్గాం ఎస్సై బోగె సంతోష్‌కుమార్ అవగాహన కల్పించారు. సదస్సులో కేజీబీవీ ఎస్ఓ కవిత, తదితరులు పాల్గొన్నారు

గౌరవ వేతనం పెంపుపై అర్చకుల హర్షం

కాల్వశ్రీరాంపూర్: దేవాలయాల్లో నిత్యం పూజలు చేస్తున్న అర్చకులకు ధూపదీప నైవేద్యానికి ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనం రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడంతో అర్చకుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పెగడపల్లి పంచముఖాంజనేయ స్వామి ఆలయంలో ఓదెల, కాలవ్శ్రీరాంపూర్ మండలాలకు చెందిన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ శాస్త్రోక్తంగా వేదాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో అర్చక పురోహితులు భాస్కర్ శర్మ, సువర్ణ రాజేందర్ శర్మ, నిట్టూరి అంబరీష్ శర్మ, వడ్లూరి సతీశ్ శర్మ, మహేశ్ శర్మ, నందగిరి శ్రీనివాస శర్మ, వెంకటాచారి, శ్రీనివాసచారి, రాజన్న, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

అర్చకుల ఇబ్బందులు గుర్తించిన సీఎం

సుల్తానాబాద్ : ధూపదీప నైవేద్య పథకంలో భాగంగా అర్చకులకు గౌరవభృతి రూ. 10,000 పెంచడం హర్షణీయమని శ్రీ వైష్ణవ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కాండూరి వాసు అన్నారు. సీఎం కేసీఆర్ అర్చకుల ఇబ్బందులను గుర్తించారన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలి

కోల్‌సిటీ: ప్రతి ఒక్కరూ మూఢనమ్మకాలు వీడాలని, నేత్రదానం చేసి ఇద్దరు అంధుల్లో వెలుగులు ప్రసాదించాలని గోదావరిఖని మగువ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి పిలుపునిచ్చారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా బుధవారం రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వశక్తి మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్లకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. మెప్మా అర్బన్ డీఎంసీ పీడీ రజిని స్పందిస్తూ తాను నేత్రదానం చేస్తానని అంగీకారం తెలిపారు. పట్టణ సమాఖ్య సమావేశాల్లో నేత్ర, అవయవదానంపై ఏజెండా పొందుపరుస్తామన్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి వాసు, మెప్మా ఇన్‌చార్జి టీఎంసీ శ్వేత, సీఓలు పాల్గొన్నారు.

అపోహలు వీడి నేత్రదానం చేయండి

ఫెర్టిలైజర్‌సిటీ: అపోహలు వీడి నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని పలువురు ప్రతినిధులు అన్నారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురంలో నివసించే గూడెం శంకరమ్మ ఈనెల 19న మృతి చెందగా ఆమె నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. బుధవారం నిర్వహించిన నేత్రదాత శంకరమ్మ సంస్మరణ సభ సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆమె కుమారులు కొమురయ్య, కుమారస్వామి, నాగరాజు, కూతురు దేవేంద్రలను అభినందించి అభినందన పత్రం అందజేశారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు బోర్ల శ్రీనివాస్, సురేష్, దేవేందర్, వాసు, శంకర్, బాణయ్య పాల్గొన్నారు.

దళిత బంధు అందించాలి

ముత్తారం: అర్హులైన వారికి దళితబంధు అందేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎడవేని సంపత్ ఆధ్వర్యంలో ముత్తారం-అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో దళితులు, పార్టీ దళిత నాయకులు ధర్నా, రాస్తారోకో చేశారు. పారనంది కొంరయ్య, శేఖర్, కిషోర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: అర్హులైన ప్రతి ఒక్కరికీ దళితబంధు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే ఇంట్లో ఇద్దరికి, అధికార పార్టీలో పదవులు పొందుతున్న వారికే అందించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండలానికి నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శంకర్, భూంపెల్లి రాజయ్య, మల్లయ్య, ఆప్సర్, గడ్డం శ్రీనివాస్, పెండ్యాల రాజు, మొండయ్య, రవి, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: అర్హులైన దళితులందరికీ దళితబంధు పథకాన్ని వర్తింపజేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం కేవీపీఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. నాయకులు శ్రావణ్, రామలక్ష్మి, సదయ్య, కమల, నిర్మల తదితరులున్నారు.

క్షీరాభిషేకం

ధర్మారం: మండలంలోని కొత్తూరులో బుధవారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలోని కటికెనపల్లి నుంచి కొత్తూరు గ్రామం నూతన రోడ్డు నిర్మాణం కోసం 2కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ నర్సయ్య, ఉపసర్పంచ్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

1,2న క్రీడా ఎంపిక పోటీలు

జ్యోతినగర్: రామగుండం(పడమర) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా ఎంపిక పోటీలు సెప్టెంబర్ 1,2న నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సంపత్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ పాఠశాలలో జరగనున్న ఎంపిక పోటీల్లో అండర్-14,17లో బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లోని పలు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రామగుండం(పడమర) మండలం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల, కేజీబీవీ, మోడల్ స్కూళ్లకు చెందిన విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో పోటీలకు హాజరుకావాలని జిల్లా ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు.

చీరెలు అందజేత

జ్యోతినగర్: ప్రజల గుండెల్లో దివంగత కార్పొరేటర్ దాసరి సావిత్రి నిలిచిందని ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సావిత్రి (సకీనా బేగం) వర్ధంతి సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఆయన చీరెలను అందించి, అన్నదానం చేశారు. పెగడపల్లి సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేతన్నలకు ప్రభుత్వం చేయూత

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పద్మశాలీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు చేయూత నందిస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పేర్కొన్నారు. బుధవారం రూ.20లక్షలతో నిర్మించిన పద్మశాలీ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతన్నలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం నేత కార్మికులకు ఆసరా, బీమా అందిస్తుందన్నారు. నేత కార్మికులకు ఆర్థికంగా ఆదుకునేందుకు బతుకమ్మ చీరెల తయారీ బాధ్యత అప్పగించిందన్నారు. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, కార్పొరేటర్లు బాదె అంజలిదేవి, బాల రాజ్‌కుమార్, పద్మశాలీ సంఘం నాయకులు శంకర్, మండల సత్యనారాయణ, సిరిమల్ల జయరాములు, తిరుపతి, చిప్ప రాజేశం, భద్రయ్య, అందె సదానందం, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో నంబర్ వన్

సీఎం కేసీఆర్ అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపారని, అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ గ్రామస్తులు బీఆర్ఎస్ చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్పొరేటర్లు జనగామ కవితా సరోజిని, దాతు శ్రీనివాస్, నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చ వేణు, జేవీరాజు, పిల్లి రమేశ్, దొమ్మేటి వాసు, తోకల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు అండగా ఉంటా

నియోజకవర్గంలోని ఆడబిడ్డలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చందర్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చందర్‌కు మహిళలు రాఖీలు కట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేద ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సాధికారత కేంద్రాలు ఏర్పాటు చేసి కుట్టుమిషన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా చండీహోమం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ అల్లూరులోని సంతోషిమాత ఆలయంలో బుధవారం చండీహోమం నిర్వహించారు. సంతోషిమాత పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు గండి వసంతలక్ష్మీ-సదానందం దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

రామగిరి: మండలంలోని రత్నాపూర్‌కు చెందిన వికలాంగులు సర్పంచ్ పల్లె ప్రతిమ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు కుమార్ స్వామి, ఉపసర్పంచ్ సత్యారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రశాంత్, సతీశ్ గౌడ్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన

జూలపల్లి: ఉపాధి హామీ పనుల నిర్వహణలో నిబంధనలు పాటించి పనులు చేయించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఉపేందర్, హరికృష్ణ సూచించారు. మండలంలోని నాగులపల్లె, పెద్దాపూర్, కుమ్మరికుంట, కాచాపూర్‌లో ఎన్ఆర్ ఈజీఎస్ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మంథని: ఆర్టీసీ బస్సుల్లో ఈనెల 30, 31న ప్రయాణించే మహిళలు తమ టికెట్, ఫోన్ నంబర్ రాసి గిఫ్ట్ బాక్స్‌లో వేస్తే డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తామని డిపో మేనేజర్ రాజశేఖరం తెలిపారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత

రామగిరి: ప్రజల రక్షణ పోలీసుల బాధ్యత అని అనుమానాస్పదంగా ఎవరైన సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని మంథని సీఐ జి.సతీశ్ అన్నారు. బుధవారం సెంటనరీకాలనీ జోన్ -1లో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్‌లో మాట్లాడారు. కొత్త వ్యక్తులు అద్దెకు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రామగిరి, మంథని, ముత్తారం ఎస్సైలు కటికె రవిప్రసాద్, దివ్య, కిరణ్, మధుసూదన్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు.

హామీలు అమలు చేయాలి

మంథని: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలులో విఫలమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంథని ఆర్డీవో హనుమ నాయక్‌కు అందజేశారు. జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెండే రాజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓదెలు, ఆయా మండలాల బాధ్యులు ఉన్నారు.

29 బిల్లుల ఆమోదం

సుల్తానాబాద్ : మున్సిపల్‌లో 47 బిల్లులు, పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేయగా 29 ఆమోదం బిల్లులు తెలిపినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత తెలిపారు బుధవారం మున్సిపల్ ఛాంబర్‌లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. రూ. 5కోట్ల సీఈఎఫ్ఐడీసీనిధులు మంజూరు కాగా వాటిని ఎలా వినియోగించాలని కౌన్సిలర్లతో చర్చించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ వైస్ చైర్మన్ బిరుదు సమత కౌన్సిలర్లు మమత, సునీత, అరుణ, జ్ఞానేశ్వరి, లక్ష్మి, గోపి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రామగిరి: మండలంలోని కల్వచర్లకు చెందిన గొంతి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని చల్లా నారాయణ రెడ్డి పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మైదం వరప్రసాద్, బొంకూరి పోచం, రాకేశ్, తదితరులున్నారు.

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, పిల్లిపల్లె, కిష్టంపల్లె గ్రామాలకు చెందిన పలువురు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు వేరువేరుగా పరామర్శించి వారి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మంత్రి జగదీశ్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

ఎలిగేడు: సూర్యాపేట బహుజన నాయకుడు వట్టే జానయ్య యాదవ్‌పై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డిని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు మారం సతీశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీఎస్పీ నాయకులు పూరెల్ల నరేశ్ గౌడ్, ముత్యం రంజిత్‌ముదిరాజ్, భూసారపు రాములుగౌడ్, తిరుపతియాదవ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై అవగాహన

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటా ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి దుర్గారావుపాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మడక, కనగర్తి, జీలకుంట, ఇందుర్తి గ్రామాల్లో ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ చేశారు. ఆయాగ్రామాల్లో ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

సుల్తానాబాద్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్, శ్రీరాములపల్లి నుంచి బుధవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఆలయంలో పూజలు

గోదావరిఖని టౌన్: భగత్‌సింగ్‌నగర్ పురాతన పోచమ్మ ఆలయ ఆధునీకరణకు కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ బుధవారం ఆలయంలో పూజలు జరిపించి ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. పంబాల పూజారులు తోగరి తిరుపతి, డివిజన్ నాయకులు బండ కనుకయ్య, పొన్నం సంపత్, గుడికందుల రవి, గాదం భాస్కర్, కోడం శ్రీను, బొమ్మ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు లక్కీ డ్రా

సుల్తానాబాద్ : మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం లక్కీ డ్రా బాక్స్‌ను ఏర్పాటు చేసినట్లు కంట్రోలర్ జేపీ రావు తెలిపారు. సుల్తానాబాద్, పెద్దపల్లి, గోదావరిఖని, ఓదెల, శ్రీరాంపూర్, కరీంనగర్‌తో పాటు పలు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాట్లు చేసినట్లు కరీంనగర్ ఆర్టీసీ 2వ డిపో మేనేజర్ మల్లయ్య కోరారు. బస్టాండ్ స్టాఫ్ ఖాదర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి (వాట్సప్) గ్రూప్ సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధురాలికి గృహాన్ని నిర్మించిన ఇంటిని ఎన్టీపీసీ ఎస్సై జీవన్ ప్రారంభించారు. రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ న్యూపీకే రామయ్య కాలనీకి చెందిన చంద్రమ్మ ఆమె మనమరాలు పల్లవి ఉండేందుకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చంద్రమ్మ కొడుకు సతీశ్ మృతి చెందగా శ్రీ సీతారామ సేవాసమితి సభ్యులు బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించే సమయంలో ఇల్లు లేని విషయాన్ని గ్రహించారు. వృద్ధురాలికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రూపులో చంద్రకళ పోస్ట్ చేశారు. ఈ క్రమంలోనే గ్రూపు సభ్యుడు, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మడిపెల్లి మల్లేశ్ తన వంతు సహకారంతో పాటు దాతలు అందించిన విరాళాలతో వృద్ధురాలికి ఇల్లు నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. చంద్రమ్మకు తనవంతుగా ఎస్సై రూ.5వేల అందించారు. రాజ్‌కుమార్, శ్రీదేవి, సుజాత, రమాదేవి, శైలజ, సౌజన్య, సుష్మ, సరిత, సరితలక్ష్మి, శ్రీసీతారామ సేవా సమితి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు రక్షాబంధన్

పెద్దపల్లిరూరల్:/యెటింక్లయిన్‌కాలనీ/ సుల్తానాబాద్ /గోదావరిఖనిటౌన్/ రామగిరి/జూలపల్లి: జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో బుధవారం ముందస్తు రాఖీ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థినులు, విద్యార్థులకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



రామగిరి : 'కృష్ణవేణి'లో రాఖీ కడుతున్న విద్యార్థినులు



జూలపల్లి: పెద్దాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



పెద్దపల్లిరూరల్ : ట్రినిటిలో విద్యార్థులకు రాఖీలు కడుతున్న విద్యార్థినులు